క్లుప్తంగా

భువనగిరి మీదుగా సీఎం కాన్వాయ్

భువనగిరి టౌన్ : సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం భువనగిరి పట్టణం మీదుగా రెండు పర్యాయాలు ప్రయాణించారు. మధ్యాహ్నం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శనం అనంతరం యాదగిరిగుట్ట నుంచి భువనగిరి బైపాస్ రోడ్డు గుండా మూసీ యాత్రకు గాను సంగెం వెళ్లారు. యాత్ర అనంతరం తిరిగి భువనగిరి గుండానే హైదరాబాదుకు తిరిగి వెళ్లారు. సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. సీఎం పర్యటన నేపథ్యంలో పలువురు బీఆర్‌ఎస్, వామపక్షాల నాయకులను పోలీసులు ముందస్తుగానే అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా, రాయగిరి కమాన్, భువనగిరి రోడ్డు, మోత్కూర్ రోడ్డు గుండా ఉన్న దుకాణాలను ఉదయం నుంచి మూసివేయించారు.

సాయిధామం స్టాల్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి


కేంద్రమంత్రికి కరపత్రాలు అందజేస్తున్న ఆశ్రమ నిర్వాహకుడు

బొమ్మలరామారం: హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలోని శ్రీ సాయి ధామం ఆశ్రమ స్టాల్‌ను శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ సందర్శించారు. సాయి ధామం నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి హనుమాన్ చాలీసా ఆశ్రమ సేవా కార్యక్రమాల కర పత్రాలను అందజేశారు.ఎగ్జిబిషన్ తిలకించిన పలు పాఠశాలల విద్యార్థులకు హనుమాన్ చాలీసా బుక్‌లెట్‌లను అందజేశారు.

ఉచిత వైద్యశిబిరం

చౌటుప్పల్ రూరల్ : దివీస్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో మండలంలోని జైకేసారం, అస్సోనిగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెకటేశ్వర్‌రావు,రమాదేవి,దివీస్ ప్రతినిధులు సాయికృష్ణ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

గుండాల : పశు సంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గుండాల మండలం మరిపడిగ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 240 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. 39 పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకూబ్, పాల సెంటర్ చైర్మన్ రెడ్డిరాజుల మల్లేష్, వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్, గోపాల మిత్రలు వంగూరి గోవింద్, కృష్ణ, శ్రీను, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని వినతి

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో ఉన్న బాలాజీ పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా పత్తి కొనుగోళ్లు చేయాలని అదే గ్రామానికి చెందిన రైతులు శుక్రవారం మిల్లు మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బి.శ్రీను, మహేష్, భాస్కర్, నవీన్, మహేందర్, లింగయ్య, మల్లయ్య ఉన్నారు.

బోయ అంజయ్యకు నివాళి

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోయ అంజయ్య వర్ధంతిని శుక్రవారం స్థానిక రాజీవ్ స్మారక భవనంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు బోయ రామచంద్రం, గుండు మల్లయ్య, చిట్టంపల్లి శ్రీనివాస్, సురుగు శ్రీనివాస్, బక్క శ్రీనాథ్, అర్ధ వెంకట్‌రెడ్డి, గుడ్డేటి యాదయ్య, కడగంచి వెంకటేష్, పాల్గొన్నారు.

గ్లోబల్ పీస్ అవార్డు గ్రహీతకు సన్మానం

చండూరు : సామాజిక సేవారంగంలో ముందుంటూ, ఇటీవల మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు-2024ను అందుకున్న గాంధీజీ ఫౌండేషన్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులును శుక్రవారం స్థానికంగా రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల సమాఖ్య నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బాధ్యులు శ్రీపతి శేఖర్‌రెడ్డి, గోపిడి నారాయణరెడ్డి మాట్లాడారు. నల్లగొండ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలకు ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న శ్రీనివాసులు గాంధీ గ్లోబల్ పీస్ అవార్డు సాధించడం గర్వకారణమన్నారు. ఆయన మున్ముందు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు గంట్ల అనంతరెడ్డి, పుచ్చకాయల వెంకటరెడ్డి, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోన వెంకటేశ్వరరావు, చెన్నయ్యగౌడ్ పాల్గొన్నారు.

పూజలు చేసి.. మూసీని పరిశీలించి


యాదాద్రి ఆలయ అభివృద్ధిపై జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి చిత్రంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు


యాదాద్రి ఆలయంలో ముఖ్యమంత్రికి స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, ఈఓ భాస్కర్‌రావు



వలిగొండ మండలం సంగెం వద్ద మూసీ ప్రక్షాళన సీడీని ఆవిష్కరిస్తున్న సీఎం


మూసీ ముచ్చట్ల పుస్తకం ఆవిష్కరిస్తున్న సీఎం, మంత్రి, ఎమ్మెల్యేలు


వలిగొండ మండలం సంగెం వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


సీఎం సమక్షంలో మాట్లాడుతున్న వృత్తిదారుడు నాగరాజు

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహించారు.కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

ఆత్మకూరు(ఎం): సీఎం రేవంత్‌రెడ్డి యాదాద్రిభువనగిరి జిల్లా పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శుక్రవారం ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆపార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు అనంతుల నవీన్‌రెడ్డి, సిరబోయిన మల్లేష్‌యాదవ్, బుగ్గ శ్రీశైలం, వంగపల్లి శ్రీనివాస్, కాంబోజు నాగరాజు, రేగు రమేష్, బంగారి, మహేష్ ఉన్నారు.

మోత్కూరు : మోత్కూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని పనకబండ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినోత్సావాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు గౌడ్, పైళ్ల సోమిరెడ్డి, బద్దం నాగార్జున్‌రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, కారుపోతుల వెంకన్న, లక్ష్మీనర్సింహ్మారెడ్డి, ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, కురుమిల్ల ప్రమీల, మందుల సురేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్


మోటకొండూర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్రి నర్సింహారెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, అంకం పాండు, సీత సుధాకర్, మద్ది అంజిరెడ్డి, కీర్తి సంజీవ, మందుల యాదగిరి, గునిగంటి వెంకటేశం ,కుక్క కుమార్, జయసూర్య, రావుల జంగయ్య, ముప్పిడి శ్రీను, ఉడుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ట్రిపుల్‌ఆర్ భూనిర్వాసితులతోపాటు బీఆర్‌ఎస్, సీపీఎం పార్టీల నాయకులను అదుపులోకి తీసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో అరెస్ట్ అయిన నాయకులు పోలీస్‌స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేశారు. అరెస్ట్ అయినవారిలో కొత్త పర్వతాలు, చింతల ప్రభాకర్‌రెడ్డి, కోతి రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

చౌటుప్పల్ : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు గుండు మల్లయ్య, చిట్టంపల్లి శ్రీనివాస్, సురుగు శ్రీనివాస్, అర్ధ వెంకట్‌రెడ్డి, మాదగోని శేఖర్, ఎండి.ఎజాస్‌పాష, ఎండి.రఫీ, రాచకొండ భార్గవ్, ఊదరి నర్సింహ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

భువనగిరి క్రైం : సీఎం రేవంత్ రెడ్డి మూసీ నది పరిశీలనకు రానున్న నేపథ్యంలో శుక్రవారం భువనగిరి పోలీసులు సీపీఎం, బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. వారిలో కిరణ్ కుమార్, బాణోతు రాజేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: సీఎం రేవంత్ రెడ్డి, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ పర్యటన నేపథ్యంలో బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ప్లకార్డులతో సీఎం కాన్వాయ్ వద్దకు రావడానికి సిద్ధమవుతున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, నాయకులు పాపట్ల నరహరి, సీస శేఖర్, ర్యాకల రాజు తదితరులను సీఐ రమేష్ అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు.

మల్లాపురం గ్రామంలో

మండలంలోని మల్లాపురం గ్రామంలోని బీఆర్‌ఎస్ నాయకులు మోటె రమేష్, దుద్దురు శ్రీశైలం, చల్లూరి శ్రవణ్‌ను యాదగిరిగుట్ట పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మల్లాపురంలో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాల పనులను ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డిని వారు డిమాండ్ చేశారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

అడ్డగూడూరు: అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రశ్నించే గొంతులను అనగతొక్కుతు న్న కాంగ్రెస్ పభుత్వ వైఖరిని ఖండిస్తున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి అనిల్ కుమార్ అన్నా రు. శుక్రవారం సీఎం పర్యటనలో భాగంగా మండలంలోని సీపీఎం, బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

రామన్నపేట: రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతించవద్దని డిమాండ్ చేస్తూ సీఎం సభను అడ్డుకోవాలని మాజీఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్తగా బీఆర్‌ఎస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఆరెస్టు అయిన


యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వారిలో పోచబోయిన మల్లేశం, బొక్క మాధవరెడ్డి, పున్న వెంకటేశం, మిర్యాల మల్లేశం, సాల్వేరు అశోక్,ఎండీ ఆమేర్, జాడ సంతోష్, కల్లూరి నరేష్, బొడ్డు అల్లయ్య, జాల అమరేందర్‌రెడ్డి ఉన్నారు.

మోత్కూరు : వలిగొండ మండలం సంగెం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి పాద యాత్ర సందర్భంగా ఎలాంటి నిరసనలు చేపట్టకుండా శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. వారిలో మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, కె.యాకూబ్‌రెడ్డి, గజ్జి మల్లేష్, చేతరాశి వెంకన్న, అన్నందాసు విద్యాసాగర్, కూరెళ్ల రమేష్, చుక్క అశోక్ తదితరులున్నారు.

ఆత్మకూరు(ఎం): సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం యాదాద్రిభువనగిరి జిల్లా పర్యటన సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తుగా మండల కేంద్రంలో పోలీసులు అరెస్టు చేశారు.వారిలో బీఆర్‌ఎస్‌వి జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల నాయకులు పి.శ్యంతన్‌రాజు, సుంచు నాగరాజు తదితరులు ఉన్నారు.

గుండాల : సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట పర్యటనను అడ్డుకోవడానికి వెళుతున్న బీఆర్‌ఎస్ నాయకులను శుక్రవారం స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిలో మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, అట్ల రంజిత్


చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న నాయకులు

రెడ్డి, జటంగి రాజు,కారుపోతుల సాయి, మదారు సోమయ్య ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి: సీఎం రేవంత్‌రెడ్డి మూసీ పాద యాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శుక్రవారం ముందస్తుగా బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం మధ్యాహ్నం వదిలిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పట్టణ కార్యదర్శి గునిగంటి మల్లేశ్, యాకరి నర్సింగ్‌రావు, కిష్టయ్య, చెర్కు వెంకటేశం ఉన్నారు.

ఆలేరురూరల్: సీఎం రేవంత్‌రెడ్డి యాదగిరిగుట్ట పర్యటన సందర్భంగా శుక్రవారం బీఆర్‌ఎస్, బీజేపీ, వివిధ సంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి ఆలేరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిలో చెక్క వెంకటేష్, వీరేశం, జూకంటి పోల్, మొరిగాడి శేఖర్, బాంబే రవి, బందెల సుభాష్, నాయకులు తదితరులు ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో బీఆర్‌ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. వారిలో సర్పంచ్‌ల ఫోరం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య, భిక్షం, అంజమ్మ, పాండురంగా, ఉషా, పాపయ్య, మల్లయ్య తదితరులున్నారు.

సీఎం సభలో భూ నిర్వాసితుల నిరసన


ప్లకార్డు ప్రదర్శిస్తున్న భూ నిర్వాసితుడు

చౌటుప్పల్ : మూసీ పునరుజ్జీవన యాత్రలో భాగంగా వలిగొండ మండలం సంగెం గ్రామ పరిధిలోని భీమలింగం కత్వ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చిన సందర్భంగా ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు నిరసన వ్యక్తం చేశారు. చౌటుప్పల్ మండలానికి చెందిన పలువురు ట్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు బోరెమ్ ప్రకాష్‌రెడ్డి, చింతల్ సుధాకర్‌రెడ్డి, దుబ్బటి రాములు తమ వెంట తెచ్చుకున్న ప్లకార్డులను ముఖ్యమంత్రి ప్రసంగం చేసే ప్రదేశం ముందు ప్రదర్శించారు. తమ గోడు విని న్యాయం చేయాలని నినాదాలు చేశారు. వెంటనే సమీపంలో ఉన్న పోలీసులు అప్రమత్తమై భూ నిర్వాసితుల వద్ద ఉన్న ప్లకార్డులను స్వాధీనం చేసుకున్నారు. వారిని సభా స్థలి నుంచి ప్రక్కకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో పోలీసులకు భూ నిర్వాసితులకు వాగ్వాదం జరిగింది. భూ నిర్వాసితుల గోడును సీఎం దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తాము ఇక్కడికి వచ్చామని భూ నిర్వాసితులు పోలీసులకు తెలిపారు.

కొనసాగుతున్న ఇంటింటి సమగ్ర సర్వే


సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీలో శుక్రవారం మూడో రోజు కూడ ఇంటింటి కుటుంబ ఆర్థిక, కులగణన సర్వేలో భాగంగా ఎన్యుమరేటర్లు ఇళ్లకు స్టిక్కరింగ్ చేశారు. కాగా సర్వేను మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పోచంపల్లి, రేవనపల్లి, ముక్తాపూర్‌లో కలిసి 6097 ఇళ్లను గుర్తించామని తెలిపారు. ఇప్పటి వరకు 93 శాతం ఇళ్లకు స్టిక్కరింగ్ పూర్తి చేశామని పేర్కొన్నారు.

సమగ్ర సర్వేలో కుటుంబాల గుర్తింపు

చౌటుప్పల్ రూరల్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా మొదటి దఫా కుటుంబాల గుర్తింపు మండలంలోని 26 గ్రామపంచాయతీల్లో శుక్రవారంతో ముగిసింది.నేటి నుంచి ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్‌ను నియమించి గ్రామాల్లోని కుటుంబాల వద్దకు వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన సమాచారాన్ని సేకరించే పని మొదలు కానున్నది.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు

రామన్నపేట : ప్రజాసమస్యలపై సీపీఎం రాజీలేని పోరాటాలను కొనసాగిస్తుందని ఆపార్టీ జిల్లాకార్యదర్శి ఎండీ జహంగీర్ తెలిపారు. శుక్రవారం రామన్నపేట మండలకేంద్రంలో జరిగిన ఆ పార్టీ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న మతతత్వ విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు మేక అశోక్‌రెడ్డి, కల్లూరి మల్లేశం, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం నాయకులు జెల్లెల పెంటయ్య, కూరెళ్ల నర్సింహాచారి, జనపాల అండాలు, బల్గూరి అంజయ్య, వనం ఉపేందర్, మీర్ ఖాజాఅలీ, నాగటి ఉపేందర్, కల్లూరి నాగేష్,



మహాసభలో మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

బోయిని ఆనంద్, గన్నెబోయిన విజయభాస్కర్, అంబటి మల్లారెడ్డి, తొల్పునూరి చంద్రశేఖర్, బావండ్లపల్లి బాలరాజు పాల్గొన్నారు.

తప్పులు లేకుండా కుల గణన చేయాలి


మాట్లాడుతున్న కల్లెం కృష్ణ

భువనగిరిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణన తప్పులు లేకుండా నమోదు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు కల్లెం కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ కులాల అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించి వారిని అభివృద్ధి పరచాలని అన్నారు. వృత్తిపరమైన పరికరాలు ప్రభుత్వం ఉచితంగా అందించి వృత్తుల వారిగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకులు గోద శ్రీరాములు, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏశాల అశోక్, జిల్లా గౌరవ అధ్యక్షులు చిలువేరు అంజయ్య, చెక్క వెంకటేశం, రాష్ట్ర సమితి సభ్యులు అన్నమైన వెంకటేశం, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు పాకాల పాటి రాజు, గుంటిపల్లి సత్తయ్య, కైరం కొండ ఆనంద్, సముద్రపు శ్రీను ఉన్నారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

బొమ్మలరామారం : సమగ్ర కుటుంబ సర్వే శుక్రవారం మండలంలో కొనసాగింది. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో ప్రజలనుంచి ఎన్యుమరేటర్‌లు వివరాలు సేకరించి సదరు నివాసాలకు స్టిక్కరింగ్ చేశారు. సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్ పరిశీలించారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరామకృష్ణ

బొమ్మలరామారం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న బీమా పథకాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరామకృష్ణ అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో ఎస్‌ఎస్‌టీ కీసర సీఎఫ్‌ఎల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జన సురక్ష క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఖాతాలు గల వ్యక్తులకు సుకన్య సమృద్ధి యోజన, అటల్ పింఛన్ యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి తదితర బీమా పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ దివ్య, లీడ్ బ్యాంక్ అధికారి వంశీ,ఎల్లబోయిన విశ్వనాథ్, భాను, ఉమా మహేశ్వరి పాలొన్నారు.

నేడు పీఏసీఎస్ భవన ప్రారంభోత్సవం

రామన్నపేట : రామన్నపేట మండలకేంద్రంలో రూ 1.50కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతిసంఘం(పీఏసీఎస్) భవనాన్ని శనివారం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర రోడ్డుభవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించనున్నారు. 4200 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తుల్లో అధునాతన వసతులతో భవనాన్ని నిర్మించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రైతులు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.


రామన్నపేటలో నిర్మించిన పీఏసీఎస్ భవనం

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

చిట్యాల : చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న ఈ.హేమంత్ రాష్ట్ర స్థాయి అండర్-14 విభాగంలో ఖోఖో జట్టుకు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం లుకేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నల్లగొండలో జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ కనబర్చినందుకుగాను రాష్ట్ర జట్టుకు హేమంత్‌ను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో హైదరాబాద్‌లో జరిగే అండర్-14 విభాగంలో ఖోఖో జట్టుకు హేమంత్ ప్రాతినిధ్యం వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా హేమంత్‌ను శుక్రవారం ఆ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

అడ్డగూడూరు: మండలంలోని చౌల్లరామారం గ్రామంలోని సాయి శ్రీనివాస జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా మార్కెట్ అధికారిణి సబితా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని కోరారు. కార్యక్రమంలో మోత్కూర్ మార్కెట్ కార్యదర్శి ఉమామహేశ్వర్, సీ పి.ఓ రవీందర్, సూపర్‌వైజర్, శివకుమార్, వెంకటర్యయ్య, శ్రీసతీష్ పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

చండూరు : మునుగోడులోని అమరవీరుల భవన్‌లో ఈనెల 10న నిర్వహించే చేతి వృత్తిదారుల నియోజకవర్గ సదస్సును జయప్రదం చేయాలని వృత్తి సంఘాల నాయకుడు జెర్రిపోతుల ధనంజయ్య, వరికుప్పల ముత్యాలు, సాగర్ల మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు వృత్తి సంఘాల రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, గంజి మురళి, కొండ వెంకన్న హాజరవుతున్నట్లు తెలిపారు.